ప్రచురణార్హమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పీల్ సంబంధిత అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నెంబర్.321/2020

(ఎస్.ఎల్.పి.(క్రిమినల్) నెంబర్.7903/2019ద్వారా ఉత్పన్నమైనది)

కృష్ణవేణి రాయ్ .... అప్పీలుదారుడు

వెర్సెస్

పంకజ్ రాయ్ మరియు ఇతరులు ..., ప్రతివాదులు

**తీర్పు**

**ఇందిరా బెనర్జీ – న్యాయమూర్తి**

1. లీవ్ మంజూరు చేయడమైనది.

2.ప్రస్తుత అప్పీలు , అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి , ఫాస్ట్ ట్రాక్ , జూబ్లీహిల్స్ బాంబ్ బ్లాస్ట్ కేసు (జె.హెచ్.బి.బి.సి) మరియు అదనపు ఫ్యామిలి జడ్జి, హైదరాబాద్ లో అప్పీలుదారుడు సెక్షన్ 125 సిఆర్.పి.సి. క్రింద మనోవర్తి కొరకు చేసినఅప్లికేషను , అప్పీలుదారుడు మరియు ప్రతివాది మధ్య వివాహము రద్దు అయిన కారణంతో తేదీ 07.08.2017 నాడు సదరు అప్లికేషన్ ను , కొట్టివేసిన తీర్పును, సవాలు చేస్తూ అప్పీలుదారుడు తెలంగాణా హైకోర్ట్ లో సెక్షన్ 397 /401 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 (సంక్షిప్తంగా క్రిమినల్ పి.సి) క్రింద వేసిన క్రిమినల్ రివిజన్ కేసు నెంబర్ 2587/2017 ను కొట్టి వేయుచూ తేదీ.09.04.2019. న ఇచ్చిన తీర్పు/ఉత్తర్వుల ను సవాలు చేస్తూ దాఖలు చేయబడినది.

3. అప్పీలుదారుడు 11-9-1989 రోజున లేక ఆ ప్రాంతంలో అరవింద్ చెంజి అనే ఒక అతనును , హిందూ సాంప్రదాయ ప్రకారం వివాహం చేసుకొనేను. అయితే సదరుఅరవింద్ చెంజితో అప్పీలుదారుని వివాహము ,ఫ్యామిలి జడ్జి , హైదరాబాద్ లో వేసిన ఓ.పి.నె o.847/2000ను,తేదీ 28-06-2005 నాటి డిక్రీ ద్వారా వివాహము రద్దు చేయబడినది.

4. అప్పీలుదారుని ప్రకారము సదరు డిక్రీ ద్వారా రద్దు చేయబడిన ఉత్తర్వుల తేదీ.28-06-2005 పై అప్పీలు వేయుటకు కాలపరిమితి 26-09-2005తో ముగియును. కాల పరిమితి లో అప్పీలు దారుడు గాని సదరు అరవింద్ చెంజి గాని ఎటువంటి అప్పీలు దాఖలు చేయలేదు.

5. ఆగష్టు 2006 లో దాదాపు కాలపరిమితి ముగిసిన ఒక సంవత్సరము తరువాత , సదరు ఉత్తర్వులు తేదీ.26-08-2005 ను వ్యతిరేకించుచు అప్పీలుదారుడు అప్పీలును దాఖలు చేసినాడు. అప్పీలు వేయుటలోని జాప్యమును సమ్మతించి తేదీ.13-07-2007 నాడు ఉత్తర్వులు ఇవ్వబడినవి. అయితే డిక్రీ క్రియ నిలుపుదల చేయబడినట్లు కనబడుటలేదు.

6. ఈ లోగా , 2006 లో సదరు అరవింద్ చెంజి , తిరిగి షిప్రా చెంజిని వివాహము చేసుకొన్నారు. అప్పీలుదారుడు డిక్రీకి వ్యతిరేకముగా దాఖలు చేసిన అప్పీలు మొదటినుండి నిష్ఫలమైనది. అయితే సదరు అప్పీలు ఉపసంహరించుకొన్నందున ,లాంఛనముగా తేదీ. 2-09-2016 న రద్దు గావించ బడినది.

7. తేదీ. 13-12-2014న, 9 సంవత్సరముల తరువాత అప్పీలుదారుడు సదరు అరవింద్ చెంజితో మొదటి వివాహము రద్దు కాబడిన పిదప 8సంవత్సరముల తరువాత అప్పీలుదారుని మాజీ భర్త వివాహము చేసుకొన్న తరువాత,అప్పీలుదారుడు ప్రతివాది నెం.1వివాహము చేసుకొనెను.

8. దురదృష్టవశాత్తు , అప్పీలుదారుని రెండవ వివాహము కూడా సఫలీకృతము కాలేదు. అప్పీలుదారుని ఆరోపణ ఏమనగా , ప్రతివాది నె ం.1, తనను వేధింపులకు మరియు క్రూరత్వానికి గురిచేసి, అత్తగారింటి నుండి బయటకు నెట్టి వేసినాడు.

9. అప్పీలుదారుడు, ప్రతివాది నె ం.1, పై బంజారా హీల్స్ పోలీసు స్టేషన్ నందు సెక్షన్ 406 ,498ఎ, మరియు 500 క్రింద భారత శిక్షాస్మృతి 1860 (ఇక పిదప సూచించబడిన ఐ.పి.సి) ప్రకారం ఫిర్యాదు దాఖలు చేసినారు. సదరు ఫిర్యాదు ఎఫ్,ఐ.ఆర్. నెం.470/2015 గా రిజిస్టర్ కాబడినది.

10. ఆమెకు సొంత ఆదాయ వనరులు లేవని పేర్కొంటూ ,అప్పీలుదారుడు అదనపు మెట్రో పాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి , ఫాస్ట్ ట్రాక్ , జూబిలీ హిల్స్ కార్ బాంబ్ బ్లాస్ట్ కేసు (జె.హెచ్.సి.బి.బి.సి) మరియు అదనపు ఫ్యామిలి జడ్జి , హైదరాబాద్ నందు సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(సి.ఆర్.పి.సి). ప్రకారం మనోవర్తి కోరుతూ అప్లికేషన్ ఎమ్ .సి.నెం.152/2015 దాఖలు చేసినారు.

11. మరోవైపు ప్రతివాది నె o.1 ఒక దావా ఓ.పి.నెం .475/2015 అదనపు ఫ్యామిలి కోర్ట్ , హైదరాబాద్ లో ఇతర విషయములతో పాటు , అప్పీలుదారునితో అతని వివాహము రద్దు ప్రకటించమని, దానికి కారణము , మొదటి భర్తతో అప్పీలుదారుని వివాహ రద్దు డిక్రీ పై అప్పీలు పెండింగ్ లో ఉన్న సమయంలో అతని వివాహము జరిగినది అని ఆరోపించుచు దాఖలు చేసినాడు. అప్పీలుదారుని ప్రకారం, సదరు దావా మనోవర్తి అప్లికేషన్ పై ప్రతిఘటనగా దాఖలు చేసినారు. మాకు సదరు కేసు విచారణ పెండింగ్ లో ఉన్నట్లు తెలిపినారు.

12. 22-03-2016న లేదా ఆ ప్రాంతములో , అప్పీలుదారుడు నాల్గవ మెట్రోపాలిటన్ మేజిస్టేట్ హైదరాబాద్ ముందు ,గృహహింస చట్టం 2005 క్రింద న్యాయం చేయమని ప్రతివాది నె o.1 పై ఒక ఫిర్యాదును దాఖలు చేసినారు.

13. తేదీ.2 2-05-2016 న లేదా ఆ ప్రాంతములో సదరు కేసులో ప్రతివాది నె o.1 కు వ్యతిరేకముగా ,ఇతర విషయములతో పాటు భారత శిక్షాస్మృతి

లోనిసెక్షన్ 406 ,498A మరియు 500 లో ,ఎఫ్.ఐ.ఆర్నెం.470/2015 దరిమిలా ఛార్జీ షీట్ దాఖాలు చేయబడినది.

14. తేదీ 15-03-2017 న లేదా ఆ ప్రాంతములో ప్రతివాది నె o.1,ఎఫ్.ఐ.ఆర్.నెం. 470/2015 పై తీసుకోవలసిన చర్యలను రద్దుచేయవలసినదిగా సెక్షన్ 239 సి.ఆర్.పి.సిక్రింద ఒక అప్లికేషన్ ను XIII అదనపు ముఖ్య మెట్రోపాలిటన్ మేజిస్టేట్ హైదరాబాద్ వారు తేదీ.15-03-2017 నాటి ఉత్తర్వుల ద్వారా కొట్టివేసినారు.

15. సదరు XIII అదనపు ముఖ్య మెట్రోపాలిటన్ మేజిస్టేట్ ఉత్తర్వులు తేదీ.15-03-2017 న ప్రతివాది నె o.1 దాఖాలు చేసినారు. ఈ కేసు నుండి విముక్తి చేయుటకు వేసిన అప్లికేషన్ తిరస్కరించుచు ఇచ్చిన ఉత్తర్వులనుసవాలు చేస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ జెడ్జ్ కోర్ట్ లో క్రిమినల్ రెవిజన్ పిటిషన్ నెం.192/2017 ను దాఖలు చేసినాడు.

16. సదరు క్రిమినల్ రెవిజన్ పిటిషన్ నె o.127/2017 ను మెట్రోపాలిటన్ సెషన్స్ జెడ్జ్ గారు , తేదీ23-01-2018 నాటి ఉత్తర్వుల ద్వారా అనుమతించి , ప్రతివాది నె o.1 భారత శిక్షాస్మృతి పై నమోదు కాబడిన సెక్షన్ 406 ,498 ఎ మరియు 500 నుండి విముక్తి కలిగించినారు. అప్పీలుదారుని వాదన ఏ మనగా తేదీ.23-01-2018 నాటి ప్రతివాది నె o.1 విముక్తి చెందిన ఉత్తర్వులు అప్పీలుదారునికి నోటీసు ఇవ్వబడకుండా ఇచ్చినవి.

17. ఈ లోగా ,7-08-2017 నాటి ఉత్తర్వుల ద్వారా మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ , ఫాస్ట్ ట్రాక్ , జూబిలీ హిల్స్ బాంబ్ బ్లాస్ట్ కేసు (జె.హెచ్.సి.బి.బి.సి) మరియు అదనపు ఫ్యామిలి జడ్జి , హైదరాబాద్, మనోవర్తి కొరకు సెక్షన్ 125సి.ఆర్.పి.సిక్రింద అప్పీలుదారుడు వేసిన అప్లికేషన్ ను కొట్టివేసినారు.

18. భారత శిక్షాస్మృతి లోని సెక్షన్ 406 ,498 A మరియు 500 ప్రొసీడింగ్ లో ఇతర విషయాలతోపాటు, తేదీ.23-01-2018 ఉత్తర్వులైన విముక్తి ఉత్తర్వులను ప్రతివాదికి ఇచ్చిన దానిని అప్పీలుదారుడు క్రిమినల్ రెవిజన్ పిటిషన్ నెం.149/2019 ద్వారా తెలంగాణా హైకోర్టు లో సవాలు చేసినారు మరియు సదరు ఉత్తర్వుల నిలుపుదల కొరకు ఐ.ఎ.నెం .8/2019 దాఖలు చేసినారు. తేదీ.15-02-2019 నాడు హైకోర్టు సదరు విముక్తి ఉత్తర్వులను నిలుపుదల చేసినది.

19. సెక్షన్125 సి.ఆర్.పి.సి క్రింద వేసిన మనోవర్తి కేసు ఎమ్.సి.నెం .152/2015 ను తేదీ. 07-08-2017 నాడు అదనపు మెట్రో పాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి , ఫాస్ట్ ట్రాక్ , జూబిలీ హిల్స్ బాంబ్ బ్లాస్ట్ కేసు (జె.హెచ్.సి .బి.బి.సి) మరియు అదనపు ఫ్యామిలి జడ్జి , కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ అప్పీలుదారుడు హైకోర్టు నందు క్రిమినల్ రివిషన్ కేసు నె o.2587/2017 ను దాఖలు చేసినారు.

20. పైనపేర్కొన్న 07-08-2017 తేదీ ఉత్తర్వును సవాలు చేస్తూ అప్పీలు దారుడు క్రిమినల్ రివిజన్ పిటిషన్ నెం. 2587/2017 మరొక వైపు ప్రతి వాది నెం.1 ఐ.పి.సి. , సెక్షన్స్ 406 , 498 ఎ మరియు 506లకు లోబడి తనపై నేర పూర్వక చర్యలు రద్దు చేయుట కొరకు సి.ఆర్.పి.సి. సెక్షన్ 482 దరఖాస్తు దాఖలు చేసినాడు. అప్పీలు దారుని మొదటి ప్రతి వాదితో శాస్త్రోక్తముగా జరిగిన వివాహము, రద్దు చేయబడిన డిక్రీ పై వచ్చిన అప్పీలు విచారణకు ముందుగా జరిగిన కారణము పై తేదీ 09-04-2019 ఉత్తర్వుల ద్వారా నేర పూర్వక చర్యలు కొట్టి వేయబడినవి.

21. అప్పీలు దారునికి మరియు ప్రతి వాది నెం.1 కు మధ్య వివాహం రద్దు కోరుతూ ప్రతి వాది నెం.1 దాఖలు చేసి , పెండింగ్ లో ఉన్న ఒ.పి.నెం. 475/2015 లో అప్పీలు దారుడు వ్యాజము పెండింగ్ లో ఉండగా ఐ.ఎ.నెం.1192/2017 ద్వారా మనోవర్తి కోరగా మొదటి అదనపు ఫ్యామిలి జడ్జి, హైదరాబాద్ వారు తేదీ 19-12-2018 నాడు ప్రతి వాది. నెం.1కుఉత్తర్వులు ద్వారా , తేదీ 30-11-2017అనగా దరఖాస్తు రోజు నుండి , నెలకు రూ □□లు 20,000/- చొప్పున చెల్లించ

వలెనని మరియు వ్యాజ్యము ఖర్చులకు రూ □□□లు 20 ,000/– చెల్లించ వలెనని ఆదేశించుట జరిగినది.

22. ఫ్యామిలి కోర్టు వారి 19–12–2018 నాటి పైన చెప్పిన ఉత్తర్వును సవాలు చేస్తూ ప్రతి వాది నెం.1 దాఖలు చేసిన సి.ఆర్.పి.నెం. 242/2019నుహైకోర్టు ఏక సభ్యధర్మాసనం అతి సముచితమైనతేదీ: 19–03–2019 నాటి తీర్పు ద్వారా కొట్టి వేయబడినది.

23. అదనపు మెట్రోపోలిటన్ సెషన్స్ జడ్జి , ఫాస్ట్ ట్రాక్ జూబిలీ హిల్స్ కార్ బాంబ్ బ్లాస్ట్ కేసు (జెహెచ్‌సిబిబిసి)– లేక – అదనపు ఫ్యామిలి జడ్జి , హైదరాబాద్ వారు తేదీ 07–08–2017 నాడు సి.ఆర్.పిసి.1 సెక్షన్ 125 క్రింది దరఖాస్తును కొట్టి వేస్తూ ఇచ్చిన ఉత్తర్వుల పై అప్పీల్ దారుడు దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్ నెం. 2587/2017 నూ కూడా , ప్రతి వాది నెం.1 పై నేర పూర్వక చర్యలును రద్దు చేసిన అదే ఆధారముపై తేదీ 09–04–2019 ఉత్తర్వు ద్వారా కొట్టి వేయబడినది.

24. హైకోర్టు గుర్తించినట్లే , అప్పీల్ దారుడు మరియు ప్రతివాది నెం.1 లు తేదీ 13–12–2014 నాడు అమలులో ఉన్న ఆచారములు ప్రకారంగా వివాహం జరిగిన విషయంలో ఎటువంటి వివాదము లేదు. ఈ అప్పీలులోని క్లుప్త ప్రశ్న ఏమంటే , తన మొదటి భర్తతో వివాహము రద్దు డిక్రీ మీద అప్పీలు ఇంకనూ పెండింగులో ఉన్నదను కారణము , ప్రతివాది నెం. 1తో ఆమె వివాహము చెల్లదను ఆధారము పై సిఆర్. పి.సి. సెక్షన్ 125 లోబడి , అప్పీలు దారునికి మనోవర్తి తిరస్కరించబడి ఉండవలసినదా వేరు మాటలలో చెప్పాలంటే ,డిక్రీ క్రియ నిలుపద లేనప్పటికీ కూడా , విడాకుల డిక్రీ నుండి వచ్చిన అప్పీలు పెండింగులో వుండగా జరుపుకున్న రెండవ వివాహము చెల్లుబాటు కాదా.

25. సౌలభ్యము కొరకు ,హిందూ వైవాహిక చట్టము, 1955లోని సెక్షన్లు–5,11 మరియు 15 లు , ఈ క్రింది ఇవ్వబడినవి :

“ 5 . **హిందూ వివాహమునకు షరతులు :**

ఈ క్రింది షరతులుకు కట్టు బడినట్లైతే , ఏ ఇద్దరు హిందువుల మధ్యైనా వివాహం శాస్త్రోక్తముగా జరిపించ వచ్చును, అవి ఏమనగా :

(i) వివాహ కాలంలో ఏ ఇద్దరికీ బ్రతికున్న భాగస్వామి ఉందరాదు :

(ii) వివాహ కాలంలో ఏ వ్యక్తీ :

(ఎ) మానసిక అస్వస్థత రీత్యా, చెల్లదగు ఒప్పుదల ఇచ్చుటలో అసమర్ధుడైన

(బి) చెల్లదగు ఒప్పుదల ఇచ్చుటలో సమర్ధుడైనప్పటికీ , వివాహమునకు మరియు సంతోనోత్పత్తికి సరిపోనంత మానసిక దౌర్భాల్యము వంటి వాటితో బాధపడుతున్నట్లైతే లేక :

(సి) మళ్లీ మళ్లీ వచ్చు ఉన్మాదము లేక మూర్చ వ్యాధి గ్రస్తుడైనట్లేయితే

(iii) వివాహ సమయంలో వరుడు ఇరువది ఒక్క సంవత్సరములు వయసు పూరై ఉండవలెను , మరియు వదువు 18 సం□□లు వయసై వుండవలెను.

(iv) వ్యక్తులు నిషేదిత బంధుత్వపు అంతస్థులోబడి లేనట్లయితే , వారి వారి ఆచార వ్యవహారములు అనుమతించినట్లేయతేనే :

(v) వ్యక్తులు ఒకరికొకరు సపిందులు కానట్లైతే , వారిలో ఒక్కొక్కరి ఆచార వ్యవహారములు ఆమోదించనట్లైతేనే ;

xxx xxx xxx

11. **<u>చెల్లుబాటు కాని వివాహములు</u>**:– ఈ చట్టము అమలులోనికి వచ్చిన తరువాత నిర్వహించబడిన ఏ వివాహము చెల్లదు మరియు రద్దు కాబడును. ఇందలి ఏ వ్యక్తయినా ఇతర వ్యక్తి పై , తన దరఖాస్తు పై నిర్దేశించిన సెక్షన్ 5 నందలి షరతులు ( i), (iv), మరియు ( v) లో ఏదేని ఒక దాని ఉల్లంఘన జరిగినట్లైతే, దానిని రద్దు డిక్రీ ద్వారా ప్రకటించ బడవచ్చును.

15. **<u>విడాకులు పొందిన వ్యక్తి తిరిగి ఎప్పుడు వివాహము చేసుకొనవచ్చును</u> :** –విడాకులు డిక్రీ ద్వారా వివాహము రద్దు కాబడినప్పుడు , లేదా డిక్రీకి వ్యతిరేకంగా అప్పీలు చేయు హక్కు లేనప్పుడు గానీ లేక అప్పీలు చేయు హక్కు ఉన్నప్పటికీ , అప్పీలు దాఖలు చేయకుండగానే అప్పీలు వేయు గడువు ముగిసినట్లయినా , లేక అప్పీలు వేసినా అది కొట్టి

వేయబడినట్లయితే వివాహంలోని , ఇరువురిలో ఏ వ్యక్తైనా తిరిగి వివాహం చేసుకొన్నట్లైయితే అది చట్టబద్ధమైనదే.”

26. చెల్లని మరియు రద్దు చేయబడిన వివాహము , చట్టం దృష్టిలో వివాహమే కాదు అను విషయము చక్కగా పరిష్కరించబడినది. ఎక్కడ వివాహం రద్దుకాబడిందో అదే ఆధారం మీద మాత్రమే మనోవర్తి కొరకు దరఖాస్తునురద్దు చేయవచ్చును. హిందూ వైవాహిక చట్టము , సెక్షన్–5 లోబడి, ఈ క్రింది షరతులకు లోబడి , ఏయిద్దరి హిందువుల మధ్యన ఒక వివాహాన్ని చెల్లదగినట్లుగా జరిపించ వచ్చును:–

(i) ఏ ఒక్కరికి వివాహ సమయంలో బ్రతికున్న భాగస్వామి కలిగి

ఉండరాదు [ హిందూ వైవాహిక చట్టము, సెక్షన్ 5 (1) ] ;

(ii) హిందూ వైవాహిక చట్టములోని సెక్షన్ 5( ii) లో ప్రత్యేకించి చెప్పబడిన , పరిస్థితులలో ఏ ఒక్కరూ చెల్లదగు సమ్మతి ఇచ్చుటకు అసమర్థుడై ఉండరాదు.

(iii) వివాహమునకు చెందిన వ్యక్తులు, తగిన వయస్కులై వుండాలి, అనగా వరుడు 21సం□□లు వయస్సు నిండి ఉండవలెను, మరియు వధువు 18సం□□లవయస్కురాలై, వివాహ సమయంలో ఉండవలెను.

[ హిందూ వైవాహిక చట్టములోని సెక్షన్ 5 (iii)];

(iv) వ్యక్తులు పరిపాలితమైన వారి వారి ఆచార వ్యవహారములు వివాహానికి అనుమతిస్తే తప్ప , వారు నిషేదింపబడిన బంధుత్వములో ఉండరాదు.

[ హిందూ వైవాహిక చట్టములోని సెక్షన్ 5 ( iv)];

(v) ఇరు పక్షముల వారిలో ఒకరికి ఇంకొకరు సపిండులు కానిచో , వారి మధ్యలో వారు బద్ధులైన ఆచార వ్యహారములు వారి మధ్య అనుమతీస్తే తప్ప

[హిందూ వైవాహిక చట్టము , సెక్షన్ 5(v)]

27. చట్టము అమలైన తరువాత జరిగిన ఏ వివాహమైనా చెల్లదు రద్దు కావాల్సినదే అనునది ,హిందూ వైవాహిక చట్టము నందలి సెక్షన్ 11, నిబంధన చేయబడినది. ఇందుకు చెందిన, ఏదేని ఒక కక్షి ఎదిరి కక్షిపై దాఖలు చేసిన పిటిషన్ , నిబంధనలు (i), (iv) మరియు (v) లోని సెక్షన్ 5 నందలి షరతుల అతిక్రమణ జరిగినట్లైతే, ఆ పిటిషన్ పై రద్దు డిక్రీని ప్రకటించ వచ్చును.

28. సెక్షన్లు 5 , 11 మరియు 15 లను శ్రద్ధగా చదివినట్లైతే అవి సమృద్ధిగా స్పష్టీకరించేది ఏమనగా , సెక్షన్5, ఇద్దరు హిందువుల మధ్య శాస్త్రోక్తముగా వివాహం జరిపించుటకు షరతులు నిర్దిష్ట పరచుచున్నవి, అందులోని కొన్నిషరతులఉల్లంఘున మాత్రమే వివాహాన్ని చెల్లనిదిగా చేయును.

29. హిందూ వైవాహిక చట్టములోని , సెక్షన్ 5 యొక్క ఉల్లంఘునతో , వివాహము జరిగిన సమయంలో ఎక్కడైతే , వారిలో ఒకరు గాని , లేక ఇద్దరూ బ్రతికి యున్న జీవిత భాగస్వామిని కలిగియున్ననట్లైతే అది చెల్లదు. అదే విధంగా వారి వారి యొక్క ఆచార వ్యవహారములు అనుమతిస్తే తప్ప, వివాహమునకు చెందిన వ్యక్తులు నిషేదిత బంధుత్వము పరిమితిలో ఉన్నట్లైతే ఆ వివాహము చెల్లదు, లేక ఒకరికి ఇంకొకరు సంపిండులైనట్లైతే , మళ్లీ వారి వారికి చెందు ఇద్దరి పరిపాలిత ఆచార వ్యహారములు సమ్మతిస్తే తప్ప, ఆ వివాహము చెల్లదు [ సెక్షన్ 5 (iv) మరియు 5 (v)]

30. హిందూ వైవాహిక చట్టములోని , సెక్షన్లు 5( ii) లేక 5( iii)ల యొక్క ఉల్లంఘున వివాహమును రద్దు గాని చెల్లనిదిగా గానీ చేయదు. అటువంటప్పుడు , తక్కువ వయసులో ఉండి , వివాహంలో ఉన్న వ్యక్తిఎన్నికపై ఆ వివాహాన్ని రద్దు చేయవచ్చును, లేక ఆ వ్యక్తి వివాహానికి చెల్లదగిన విధంగా సమ్మతి ఇవ్వలేనప్పుడు కూడా.

31. సెక్షన్ 15 స్పస్టీకరించేది ఏమనగా , విడాకుల డిక్రీ ద్వారా ఒక వివాహము రద్దు చేయబడినప్పుడు మరియు అట్టి డిక్రికి వ్యతిరేకంగా అప్పీలు చేయు హక్కు లేనప్పుడు లేక అటువంటి అప్పీలు చేయుటకు హక్కు ఉన్నప్పుడు ,అప్పీలు దాఖలు చేయకుండగానే అప్పీలు గడువు ముగిసినప్పుడు లేక అప్పీలు దాఖలు చేయబడినా అది కొట్టి వేయ బడినప్పుడు , వివాహములోని ఇద్దరిలో ఎవరైనా తిరిగి వివాహము చేసుకొనుట చట్టబద్ధమైనదే. అప్పీలు పెండింగ్ లోఉండగా జరిగిన వివాహము చట్ట విరుద్ధమని ప్రకటించాలనునది చట్ట సభ యొక్క ఉద్దేశ్యమే అయ్యుంటే,సెక్షన్–11 ఆ విధంగా స్పష్టమైన నిబంధన చేసి యుండెడిది.

32. అనురాగ్ మిట్టల్ మరియు షెయిలీ మిశ్రా మిట్టల్ గా (2018) 9 ఎస్.సి.సి. ,691లో ప్రచురితమైన వ్యాజ్యములో ఈ కోర్టు అభిప్రాయపడినది, సెక్షన్ 15 యొక్క, ఉద్దేశ్యము వివాహం రద్దు

డిక్రీ పై అప్పీలు దాఖలు చేసిన వ్యక్తి యొక్క రక్షణ కల్పించుట , అటువంటి అప్పీలును నీరు గార్చకుండా, జాగ్రత్త పడుట. సెక్షన్ 15 కల్పించు రక్షణ ప్రాధమికంగా , విడాకులు డిక్రీని ఎదుర్కొంటున్న వ్యక్తికి. తన అనురాగ్ మిట్టల్ ( పైన చెప్పిన) అంగీకార యోగ్యమైన తీర్పులోని బొబ్డే, న్యాయమూర్తి, గుర్తించినట్లుగా :-

" న్యాయమూర్తి నాగేశ్వర రావు తీసుకున్న అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను , కానీ మన సమక్షంలో ఉన్న ప్రశ్న ఇందుకు పూర్వమే లీలాగుప్తా మరియు లక్ష్మి నారాయణ్ [ లీలాగుప్తా మరియు లక్ష్మి నారాయణ్, (1978) 3 ఎస్.సి.సి.,258] అను తీర్పులోఏ విధంగా పరిష్కరించబడేనో చెప్పవలసిఅగత్యమున్నది. " అది న్యాయ సమ్మతమైనది కాదు " మొదలగు – షరతులలోని శబ్ధమలు స్పష్టమైన ప్రతికూల షరతులుగా అవి నిషిద్ధములైనప్పటికీ , లీలాగుప్తా , పేరా 9 లో [ లీలాగుప్తా మరియు లక్ష్మి నారాయణ్ ,(1978)3ఎస్.సి.సి.,258] షరతులలో విధించినట్లుగా వివాహమునకు అసమర్ధత, రద్దు అనబడు అనుమానమునకు దారి తీయదా అని ఈ న్యాయస్థానము అభిప్రాయపడినది. నిషేధము అనునది లేనప్పుడు , రద్దును ఊహించుట అనునది చాలా అతి పెద్ద కష్టము, ఎక్కడైతే ప్రతికూలమైన శబ్ధములు లేవో , కానీ , మరో వైపు " అది న్యాయపూర్వకమైనదే " అనునట్టి అనుకూలమైన శబ్ధములు. న్యాయమైనదిగా కాక పూర్వము జరుపడిన వివాహమును ఆ విధంగా వూహించుట న్యాయమైనది కాబోదు , మరియు శబ్ధములు ఒక అశక్తను సృష్టించును , రద్దు లేక చెల్లనిదిగా ఊహించుట అనునది సాధ్యము కాదు , చూడు లీలాగుప్తా కేసులోని పేరా 9 మరియు 10 ....

" .......... నిర్ణయి ంచబడిన సారాంశము ఏమనగా చట్టములోని నిబంధనలు వివాహమునకు అసమర్ధతను ఆదేశించినట్లైతే మరియు ,అయినప్పటికీ ఒక వ్యక్తి అసమర్ధత కల్గివున్నా , వివాహము చేసుకున్నట్లైతే అట్టి రద్దుకు స్పష్టమైన నిబంధన , ప్రటనగా లేని పక్షములో , అట్టి వివాహము రద్దు కాదు. అధికారములలో శాసనము అసమర్ధతను విధించినది , "ఇది న్యాయబద్ధమైనది కాబోదు " వంటి వ్యతిరేకాత్మకమగు భాష విధించిన అసమర్ధతకు లేక సకరాత్మక భాష విధి ంచిన ''అసమర్ధతకు ఎటువంటి భేధము లేదు ( కొన్ని , షరతులలో , అది లేనప్పుడు అది న్యాయ వ్యతిరేకమైనవని ఉద్ధేశించినట్లైతే) ". ఒక నిర్దేశిత కాలములో జరిగిన వివాహము చెల్లనిది కాజాలదు, ఎందుకనగా అది ఒక అసమర్ధతతో జరిగినది కనుక , ఈ విషయంలో న్యాయము ఇంతకు పూర్వమే , ఈ కోర్టు నిర్ధారించినవిధంగా కనుపించుచున్నది. చట్టబద్ధమైన వివాహంలోని ఇతర షరతులపై , స్పష్టముగా

ఎట్టి ప్రభావము ఉండదు. ప్రస్తుత కేసులోని న్యాయమును లీలాగుప్త కేసులోని పై తీర్పు బల పర్చుచున్నది. ”

33. (1978) 3 ఎస్.సి.సి ;258 లో ప్రచురితమైన లీలాగుప్త మరియు లక్ష్మి నారాయణ్ మరియు ఇతరులుగా ప్రచురితమైన కేసులో ఈ కోర్టు నిర్ణయము:

“ ......... చట్టము యొక్క నివేదన ఏమనగా ఒక వ్యక్తికి చట్ట సమ్మతమైన విషయం కాదో , అటువంటి క్రియ చేసినట్లయితే అతి చట్ట వ్యతిరేకమైనదే. కానీ , ఎప్పుడైనా ,ఒక శాసనము ఒక నిర్దిష్ట చర్య జరుగుటను నిషేదించునో , దానిని చట్ట వ్యతిరేక చర్యగా చేయునో , దాని ఉంల్లంఘనకు పరిణామములు ఏర్పాటు చేయకుండా, అది జరిగినప్పుడు చెల్లదని చెప్పుట న్యాయ సమ్మతము కాదు , ఎందుచేతనంటే ప్రతి చట్ట వ్యతిరేక చర్యను చెల్లదను చెప్పుటతో సమానము.”( పేరా 10 )

“ వారిలో ప్రతి ఒక్కరు , కొంత కాలము రెండవ వివాహము చేసుకొనుటను నిషేధించబడినంత మాత్రాన , కొన్ని ప్రయోజనముల దృష్ట్యా , విడాకుల డిక్రీ అమలులో ఉండినా కూడా, మొదటి వివాహము , జీవించివున్నట్లా లేక జీవించిఉన్నట్లు భావించవలసి ఉండునా అనునది చెప్ప జాలాము ....... కొంతకాలము కొరకు రెండవ వివాహము కొరకు అసమర్ధత మొదటి వివాహమును జీవించియున్నట్లు వ్యవహరించుటపై ప్రభావముండదు” (పేరా13)

“ ఈ విధంగా , విషయమును అన్నివీలైనకోణములలోను పరీక్షించుచూ , మరియుచట్టములోనిప్రణాళిక, కొన్ని వివాహములను చెల్లనివిగా వ్యవహరిస్తున్న వాస్తవామును దృష్టిలో ఉంచుకుని, మరియు ఏకకాలంలో కొన్ని వివాహములు శిక్షార్హమైనవిగా చేయబడినవి. కానీ ఇంకా రద్దు కాబడలేదు మరియు , సెక్షన్ 15 లోని షరతుల ఉల్లంఘనతో జరిగిన వివాహమునకు సంబంధించి ఎటువంటి పరిణామ క్రమములు గురించిన ఏర్పాటు లేదు ,అటువంటి వివాహము చెల్లదని చెప్ప జాలము ” ( పేరా20)

34. అప్పీలు దాఖలు చేయుటకు కాల పరిమితి పూర్తిగా సంవత్సరము గడిచిన తరువాత , విడాకులు డిక్రీ పై అప్పీలు దాఖలు చేసిన కేసులలోని వాస్తములు మరియు పరిస్థితులు సెక్షన్ 15 యొక్క ప్రతిబంధకము ఆకర్షింపబడదు . డిక్రీ పై అప్పీలు చేయు హక్కు లేనప్పుడు సెక్షన్ 15 , వివాహము రాద్దైన పిదప వివాహమును అనుమతిస్తున్నది లేక అటువంటి అప్పీలును హక్కు ఉన్నప్పటికీ, అప్పీలు సమర్పించకుండానే, అప్పీలు వేయు గడువు మించినచో , లేక అప్పీలు దాఖలైనా

కాని అది కొట్టివేయబడినది. ప్రస్తుత కేసులో నిర్దేశించిన కాల పరిమితిలోగా ఎటువంటి అప్పీలు దాఖలు కాలేదు.

35. హిందూ వైవాహిక చట్టములోని సెక్షన్ 15 కి లోబడి ఏదైనా ప్రతిబంధకము ఉన్నట్లైతే అది కేవలము గడువులోగా దాఖలైనా అప్పీలుకు మాత్రమే వర్తించును మరియు అప్పీలు దాఖలు గడువు జ్యాప్యము క్షమించిన మీదట కాదు, వ్యక్తులు లేక వారిలో ఏ ఒక్కరి మీదనైనా, అప్పీలు పెండింగులో ఉండగా, వారిని పునర్వివాహము చేసుకొనుటను విడాకులు డిక్రీ పై నిరోధము ఉన్నా లేక మధ్యంతర ఉత్తర్వులు కోర్టు ఇచ్చి ఉన్నా, తప్పించి.

36. పైన గమనించినట్లుగా, ప్రారంభము నుండి అన్ని ఆచరణ ఉద్దేశ్యములకు, అప్పీలు నిష్ఫలమైనది, అప్పీలు దాఖలు గడువు ముగిసిన పిదప, అప్పీలు దారు మాజీ భర్త చట్టబద్దము గానేపునర్వివాహము చేసుకొనుట, వలన, మరియు అప్పటి వరకు అప్పీలు లేకపోయినది.

37. విడాకులు తరువాత చెల్లదగినదిగా జరిగిన వివాహము మరియు, ఆలస్యముగా దాఖలు చేయబడిన విడాకుల డిక్రీపై, అప్పీలు దాఖలు కాల పరిమితి గడిచినఆలస్యముగా పిదప దాఖలైన అప్పీలు పై అ వివాహమును రద్దు పర్చవలెననుట శసన కర్తల ఉద్ధేశ్యము ఎన్నటికీ కాజాలదు. అప్పీలు దారు యొక్క 2006 లో, మాజీ భర్త యొక్క పునర్వివాహము, అతనికి బ్రతికున్న జీవిత భాగస్వామి లేరని గుర్తిస్తూ, అది చట్ట ప్రకారం చెల్లునది అయితే, అప్పీలు దారుని యొక్క తదుపరి పునర్వివాహము కూడా రాద్దైనిదిగా కారాదు. మేము, పైన పేర్కొన్న ఈ కోర్టు యొక్క లీలా గుప్తా కేసులోని అభిప్రాయముతో సంపూర్ణ ఏకీ భావముతో ఉన్నాము, అది ఏమనగా, కొంత కాలమునకు, రెండవ వివాహమునకు, వారిలో ఒక్కరిపై నిషేధము యొక్క ప్రభావము, విడాకులును చెల్లనిదిగా చేయుట, అది జీవించియే ఉన్నట్లు గానే భావించి రద్దయిన వివాహాన్ని కొనసాగించుటకు కాదు.

38. హిందూ వైవాహిక చట్టము, సెక్షన్ 11 క్రింద సరియైన చర్యలు ద్వారా, సమర్ధమంతైన కోర్టు యొక్క వివాహ రద్దు ప్రకటన ఉన్నంత వరకు, వివాహము రద్దు చేయబడినది కారణము మీద, మనోవర్తి తిరస్కరింపబడరాదని, అప్పీలు దారుని తరపున విజ్ఞులు వకీలు కూడా వాదించినారు. ఒక డిక్రీ నుండి వెలువడిన అప్పీలు పెండింగ్ లో ఉండగా జరిగిన వివాహము మొదటి నుండి చెల్లుబాటు కానిది, కాదు, మరియు కాలపరిమితి గడిచిన తరువాత దాఖలైన అప్పీలు విషయంలో ఏ మాత్రము కాదు, అని చెపుతూ మేము నిశ్చయించి ఇచ్చిన ప్రకటన దృష్టా ఈ ప్రశ్న జోలికి మనము పోనవసరం లేదు.

39. క్రిమినల్ పిటిషన్ నెం. 14188/2015 నందలి ఉత్తర్వు ఆధారముగా , తీర్పు మరియు ఉత్తర్వు పై వచ్చిన అప్పీలును , తేదీ 07-08-2017 నాటి ఉత్తర్వును స్వీకరించుట అనునది నిలువ జాలదు తేదీ. 02-09-2016 ఉత్తర్వు ద్వారా అప్పీలు కొట్టి వేయుట ఒక లాంఛనము మాత్రమే.

40. అప్పీలు అనుకూలముగా స్వీకరించబడినది అప్పీలులోని ఉత్తర్వు , మరియు తేదీ 07-08-2017 నాటి, ఎం.సి. నెం. 152/2015 నాటి ఉత్తర్వును కొట్టి వేస్తూ, అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి, హైదరాబాద్ వారి ఉత్తర్వులు రద్దు చేయవడినవి. అప్పీలుదారుని మనోవర్తి , కొరకు హక్కు ప్రతిపాదన దరఖాస్తు పైన ఎమ్.సి.నెం. 152/2015 ను నిర్ణయాదికార పరిధి కల్గియున్న , నిర్ణయము కొరకు సముచిత కోర్టునకు పంపబడినది . ఇద్దరు కక్షిదారులలో ఏ ఒక్కరి హక్కులపై , వివాదాంశముల పైన ప్రతికూల అభిప్రాయము లేకుండా, వ్యాజ్యమైన ఒ.పి.నెం. 475/2015లోను, క్రిమినల్ పి.సి. నందలి సెక్షన్ 125కి లోబడిన దరఖాస్తు పైన గాని , సముచిత / ఫ్యామిలి కోర్టు నుండి తదుపరి ఉత్తర్వులు వెలువడు వరకు , ఈ మధ్య కాలములో , ప్రతివాది నెం.1 , అప్పీలు దారునకు , తేదీ 19-12-2018 నాటి ఫ్యామిలి కోర్టు ఆదేశించిన ప్రకారం , ప్రతి నెలా రూ □□20,000/-లు మనోవర్తి చెల్లించవలెను. ప్రతివాది నెం. 1 ,00000/- ( లక్షరూపాయలు ) లు పెద్ద మొత్తము నగదుగా కూడా , మనోవర్తి బకాయిలుగా , వాదికి , తారీకు నుండి నాలుగు వారములలోగా చెల్లించవలెను. తదుపరికాలంలో సముచిత / ఫ్యామిలి కోర్టు నిర్ణయించిన ప్రకారంగా మనోవర్తి బకాయిలు సర్దుబాటు చేయవచ్చును.

న్యాయమూర్తి

( ఇందిరా బెనర్జీ )

న్యాయమూర్తి

(ఎమ్.ఆర్. షా)

ఫిబ్రవరి 19, 2020

కొత్త డిల్లీ.

<u>గమనిక :</u> స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.